పత్రికాప్రకటన కాకినాడ, మార్చి 16, 2020.

అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగం తెలుగు ప్రజలందరికి స్ఫూర్తి నిస్తుందని జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి అన్నారు.

సోమవారం పొట్టి శ్రీరాములు 120వ జయంతి సందర్భంగా కాకినాడ సిబియం స్కూల్ సెంటర్ వద్ద నున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ జి.లక్ష్మీశ, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, జెడ్.పి సిఇఓ యం.జ్యోతి లు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు అమరణ నిరాహార దీక్ష చేసి అమరులైన పొట్టి శ్రీరాములు మహోన్నత వ్యక్తి అని తెలిపారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రసాధనతో పాటు భారతదేశ స్వాతంత్రం కోసం గాంధీజీ అడుగు జాడల్లో నడిచిన గొప్పవ్యక్తి పొట్టి శ్రీరాములని కలెక్టర్ తెలిపారు. ఆయన యొక్క త్యాగానికి గుర్తిగా మన రాష్ట్రంలో ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టడం గొప్ప విషయమన్నారు. పొట్టి శ్రీరాముల జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువత స్ఫూర్తి పొందాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ నగర కమీషనర్ కె.రమేష్, బిసి వెల్ఫేర్ డిడి సిహెచ్.హరిప్రసాద్, కాకినాడ అర్బన్ తాహసిల్దార్ వై.ఎస్.హెచ్.సతీష్, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)